బాధిత కుటుంబాలకు పరామర్శ

జడ్చర్ల : నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

జడ్చర్ల, మే 11 : జడ్చర్ల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుడు దర్శన్(56) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దర్శన్ ఇంటికి చేరుకొని పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో నాయకులు సుదర్శన్‌గౌడ్, మురళి, యాదయ్య, వెంకటేశ్, చైతన్య, సతీశ్, నాగిరెడ్డి, ఇంతియాజ్‌ఖాన్, శ్రీకాంత్, హరికృష్ణగౌడ్, శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, మే 11 : మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త తూక్యనాయక్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఆదివారం బాధితుని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటుందని, కార్యకర్తలు ఎవ్వరూ కూడా అధైర్యపడొద్దని ఆయన భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, నాయకులు మురళీధర్‌గౌడ్, రామురా థోడ్ పాండు ఉన్నారు.

భూత్పూర్ : పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

విలేకరుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ఎమ్మెల్యే యెన్నంను కలిసిన ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు

మహబూబ్‌నగర్, మే 11: విలేకరుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నూతన కమిటీ ఏర్పాటు కోసం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో విజయం సాధించి, కొత్తగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ భవనం ఆధునీకరణ కోసం ఆర్ అండ్ బీ అధికారులతో అంచనా చేయించాలని సూచించారు. మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్‌కు రాష్ట్రంలోనే మంచి పేరు తెచ్చే విధంగా ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు పనిచేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా, సామాన్యులకు అండగా ఉంటూ, ప్రజా సమస్యల్ని ప్రభుత్వానికి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయంగా పనిచేయాల్సిన బాధ్యత నూతన కమిటీ భుజస్కంధాల పై ఉందని ఆయన స్పష్టం చేశారు. సమాజ హితమైన వార్తల పైన దృష్టి సారించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నరేందర్ చారి, ప్రధాన కార్యదర్శి నరేందర్ గౌడ్, కోశాధికారి యాదయ్య, ఉపాధ్యక్షుడు వెంకటేశ్, ధరణి, సంయుక్త కార్యదర్శి సతీశ్‌కుమార్, మణిప్ర సాద్ కృష్ణ, ఈసీ సభ్యులు రవికుమార్, రామ కొండ, షాబుద్దీన్, ఆహేద సిద్దికి, ఆయా పత్రికల బ్యూరో ఇన్‌చార్జులు వెంకటేశ్వర్ రావు, రవీందర్ రెడ్డి, కిశోర్‌కుమార్, సూర్యశివకుమార్, మధుసూదన్ రావు పాల్గొన్నారు.

క్రీడలతోనే ఆరోగ్యం

మక్తల్, మే 11 : క్రీడలు అడడంతోనే ఆరోగ్యంగా ఉండడంతోపాటు శరీరం దృఢంగా పెరుగుతుందని నారాయణపేట జిల్లా సైకిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాలం అన్నారు. మక్తల్ మండలం కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీడీ రూప విద్యార్థులకు ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమానికి ఆదివారం గోపాలం ముఖ్య అతిథిగా హాజరై క్యాంప్‌లో శిక్షణ పొందిన విద్యార్థినులకు మేడల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్, కర్ని ఉన్నత పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్నటువంటి రూప గత నెల 25 నుంచి ఈనెల 11వ తేదీ వరకు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఖోఖోలో ఉచితంగా శిక్షణ అందించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల మైన భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీ రూప, క్రీడాకారులు ఉన్నారు.

విద్యార్థినులకు మెడల్స్ అందజేస్తున్న సభ్యులు

రేపటి నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

నారాయణపేట రూరల్, మే 11: పేట జిల్లాలోని వివిధ కేటగిరీల ఉపాధ్యాయులకు ఈనెల 13వ తేదీ నుంచి యాదగిరి రోడ్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల నారాయణపేటలో ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఏఎంవో విద్యా సాగర్ తెలిపారు. మొదటి విడతగా ఈనెల 13 నుంచి 17వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగనుంది. ఈ శిక్షణలో స్కూల్ అసిస్టెంట్ గణితం 176మంది ఉపాధ్యాయులు, ఆంగ్లం 143మంది ఉపాధ్యాయులు, సాంఘిక 162మంది ఉపాధ్యాయులు, ఉర్దూ మీడియం ఎస్జీటీలు 55మంది ఉపాధ్యాయులకు శిక్షణ జరగనుంది. మిగతా ఉపాధ్యాయులకు 20నుంచి 24వ తేదీ వరకు జిల్లా కేంద్రంలో ఎస్ఎలకు మండలంలోని ఎస్జీటీలకు శిక్షణ జరగనున్నాయి. ఈ శిక్షణకు ఉపాధ్యాయులు తప్పకహాజరు కావాలన్నారు. శిక్షణలో ఎడ్యుకేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, లైఫ్ స్కిల్స్, లెర్నింగ్ అవుట్ కమ్స్‌తోపాటు తదితర విషయాలు ఉంటాయని తెలిపారు.

దేశ భక్తిని చాటుకున్న చిన్నారులు

నారాయణపేటరూరల్, మే11: మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో ఆదివారం చిన్నారులు తమ ఇంటి ఎదుట సింధూర్ 2.0 ముగ్గును చక్కగా వేసి చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. జయహో భారత్, భారత్ మాతాకీ జై అంటు రాసి తమ దేశభక్తిని చాటు కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
LONG TERM COACHING
★ BiPC-NEET & MPC-IIT Long Term Coaching Start on June, 1st , SRI CHAITANYA JR. COLLEGE, Hyd. Contact. K. ASHOK REDDY, A.O., Cell:9441884705
NT-MBNR
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748



సుర్రుమంటోంది..

- మండే ఎండలకు తస్మాత్ జాగ్రత్త
- బయటకు రావాలంటేనే జంకుతున్న జనం
- వడదెబ్బతో మృత్యువాత పడుతున్న వైనం
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

హన్వాడ, మే 11 : ఎండలు తీవ్రం కావడంతో బయటకు రావాలంటే జనం జంకాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మధ్యాహ్న సమయంలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. అంతేకాకుండా బయటకు కావాలంటే చాలా మంది గొడుగులు, స్కార్ఫ్‌లతో ఎండ వేడి నుంచి రక్షణ పొందుతున్నారు. ప్రయాణాలు చేసే వారు వడగాలికి తోడు ఉబ్బరంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉపాధి, వివిధ పనులు చేసే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరమున్నది. ఎండల నుంచి విముక్తి పొందేందుకు ఇప్పటికే అధికారులు సైతం అవగాహన కల్పిస్తున్నారు.

ఎండలకు బయటకు రావొద్దు..

ఎండలు అధికంగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకపోవడమే మంచిది. ఏదైనా అత్యవసరమైతే గొడుగు లేదా స్కార్ఫ్ వంటి వాటితో శరీరాన్ని కప్పి ఉంచేలా చూసుకోవాలి. వడ దెబ్బకు గురైతే వెంటనే దవాఖానకు తరలించాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉంటారు. ఉపాధి కూలీలు పనిప్రదేశంలో జాగ్రత్తలు తీసుకోవాలి.

- ప్రగతి, మండల వైద్యాధికారి, హన్వాడ

వడదెబ్బ లక్షణాలు..

- శరీర ఉష్ణోగ్రత పెరగడం
- తీవ్ర వైఖరి తల నొప్పి
- నాడి వేగంగా కొట్టుకోవడం
- నాలుక తడారి పోవడం
- శరీరంలో నీటిశాతం తగ్గిపోవడం
- పాక్షిక లేదా పూర్తిగా అపస్మారకానికి చేరడం
- వాంతులు, విరోచనాలు ఎక్కువ కావడం

నివారణ జాగ్రత్తలు..

- ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగవద్దు.
- తెల్లనినూలు వస్త్రాలు ధరించాలి.
- నీళ్లు, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.
- శీతల పానీయాలు అధికంగా తీసుకోరాదు.
- వడ దెబ్బకు గురైతే వెంటనే దవాఖానకు తీసుకెళ్లాలి.
- పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్న వారు జాగ్రత్తలు పాటించాలి.

వడదెబ్బకు ప్రథమ చికిత్స..

వడ దెబ్బకు గురైన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి చేర్చాలి. శరీరాన్ని చల్లని నీటితో ముంచిన గుడ్డతో తుడవాలి. వడదెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన చల్లా, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజ్ లేదో ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగించాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.

గన్నీబ్యాగుల కొరతతో పడిగాపులు

- లింగంపల్లి, కొల్లూరుకు లారీలు రాక నిలిచిన ధాన్యం
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న అన్నదాతలు

కొల్లూరు కేంద్రంలో లారీలు రాక పేరుకుపోయిన ధాన్యం

నవాబ్‌పేట, మే 11: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ఉత్సవ విగ్రహాలా కన్పిస్తోంది. అక్కడ గన్నీ బ్యాగుల కోసం అన్నదాతలు ప్రతినిత్యం కేంద్రానికి రావడం.. వెనుదిరిగి పోవడం పరిపాటిగా మారింది. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎని మిది రోజుల కిందట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభం రోజున 5వేల గన్నీ బ్యాగులు వస్తే ఒకటే రోజు రైతులు బ్యాగులు తీసుకెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చారు. ఇక అప్పటి నుంచి గన్నీ బ్యాగులు రాలేవు. నవాబ్‌పేట, దాయపం తుపల్లి, యన్మన్‌గండ్ల, రుక్కంపల్లి తదితర గ్రామాల రైతులు ఈ కేంద్రంలోనే ధాన్యం విక్రయించాల్సి ఉంది. గన్నీ బ్యాగులు రాక పోవడంతో రైతులు ధాన్యాన్ని కల్లాలు, పొలాల్లోనే కుప్పలుగా పోసి బ్యాగుల కోసం వస్తే కేంద్రం నిర్వహించే మహిళా సంఘం సభ్యులు బస్తాలు రాలేవని చెప్పడంతో ఎంతో నిరాశతో వెనుదిరిగిపోతున్నారు. అలాగే లింగంపల్లి, కొల్లూరు, చౌడూర్‌లో కొనుగోలు చేసిన ధాన్యం లిఫ్ట్ చేయకపోవడంతో ధాన్యం కేంద్రాల్లోనే పేరుకుపోయింది. ధాన్యం లిఫ్ట్ చేసేందుకు లారీలు రాకపోవడంతో కొనుగోలు చేసిన ధాన్యం ఇక్కడే ఉంటుందని కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు. ఇతర డీసీఎంలు, ట్రాక్టర్లలో తీసుకెళ్తే తమకు మిల్లర్ల వద్ద సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై వెలుగు ఏపీఎం జీవరత్నంను వివరణ కోరగా.. నవాబ్‌పేట కేంద్రానికి వచ్చిన 5వేల బ్యాగులు రైతులకు ఇచ్చేశామని, త్వరలోనే బ్యాగులు తెప్పిస్తామన్నారు. లారీల కొరత విషయమై రెండు రోజుల కిందట అదనపు కలెక్టర్ మోహన్‌రావు వివరించామని చెప్పారు. కొన్ని గ్రామాలకు లారీలు వచ్చాయని, మరికొన్ని గ్రామాలకు త్వరలోనే పంపిస్తామని చెప్పారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు కార్తీక్

వైద్యశిబిరం విజయవంతం

నారాయణపేట టౌన్, మే 11 : పేదలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని డీఎంహెచ్‌వో జయచంద్ర మోహన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని నిత్య దవాఖానలో జనరల్ వ్యాధులపై నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు స్త్రీ వైద్య నిపుణురాలు శ్రీవాణి, జనరల్ ఫిజిషియన్ కార్తీక్, చిన్న పిల్లలలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలతో క్రీడాకారుల్లో నైపుణ్యం

- క్రికెట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్

క్రికెట్ శిబిరం నిర్వహణకు సర్టిఫికెట్‌ను అందజేస్తున్న రాజశేఖర్

జడ్చర్ల టౌన్ మే 11 : వేసవి శిక్షణ శిబిరాలతో క్రీడాకారుల నైపుణ్యం వెలుగులోకి వస్తోందని క్రికెట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్‌సీఏ సౌజన్యంతో ఆదివారం జడ్చర్లలోని మినీస్టేడియం మైదానంలో వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ రెండు ఏండ్లుగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వేసవి క్రికెట్ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు రాణిస్తున్నారని పేర్కొన్నారు. వేసవి క్రికెట్ శిక్షణ శిబిరంలో శిక్షణ పొందనున్న 150 మంది క్రీడాకారులకు క్రికెట్ క్రీడా నైపుణ్యాలను గురించి వివరించారు. ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వేసవి శిక్షణ శిబిరానికి సంబంధించిన క్రీడా సామగ్రిని అందించారు. కార్యక్రమంలో ప్లైవాక్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి, డీసీసీబీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ ఉమాశంకర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ అశోక్, నిర్వాహకులు శ్రీహరికుమార్, ముజీబ్, అన్సారీ, పీఈటీలు రాములు, శంకర్‌నాయక్, మొయిన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి

నవాబ్‌పేట : వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

నవాబ్‌పేట, మే 11 : కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 20వ తేదీన నిర్వహించతల పెట్టిన సకల కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కురుమూర్తి కోరారు. నవాబ్‌పేట మండల కేంద్రంలో ఆదివారం కార్మిక నాయకులతో కలిసి ఆయన సమ్మెకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కురుమూర్తి మాట్లాడారు. కార్మిక చట్టాల ప్రకారం కార్మికుడికి కనీస వేతనం అమలు చేయాలని, పని గంటలు తగ్గించాలని, వ్యవసాయానికి ఉపాధి చటాన్ని అనుసంధానం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కమర్‌అలీ, వెంకటేశ్‌గౌడ్, గాలన్న, రంగయ్య, శ్రీనివాసులు, రమేశ్, శేఖర్, పాండు, శాంతయ్య, రాజు, పుల్లన్న పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : సమ్మె పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మహమ్మదాబాద్‌లో..

మహమ్మదాబాద్ మే 11 : కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిని నిరసిస్తూ ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్మికులతో కలిసి సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను కాలరాసేందుకు మోదీ ప్రభుత్వం పూనుకుందని, కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లెబర్ కోడ్లు తీసుకువచ్చిందని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటేశ్‌గౌడ్, కమరలి, రఘు, రాములు, కిష్టయ్య, వెంటమ్మ, సంజమ్మ పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

నారాయణపేట, మే 11: ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాము పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు కార్మిక విధానాలైనా వ్యవసాయ చట్టాలు (నల్లచట్టాలు), నూతన జాతీయ మార్కెట్ విధాన బిల్లు, కార్మిక చట్టాల రద్దు, 4 లేబర్ కోడ్‌లను తీసుకురావడాన్ని నిరసిస్తూ ఈ సార్వత్రిక సమ్మె నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐయూటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, చెన్నారెడ్డి, నర్సింహులు ఉన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాము

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మరికల్ 2008-2009

మరికల్, మే11: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2008-09 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం నంది ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చదివిన పాఠశాలలో మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం తమకు విద్యా బుద్ధులు బోధించిన ఉపాధ్యాయులకు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేవతి, అనంతసేనరావు, చెన్నయ్య, బ్రహ్మయ్య, రాఘవాచారి, జమీర్‌అలీ, ఆనంద్‌రెడ్డి, నిరంజన్, పీటీ చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

చేపల కోసం చెరువు నీళ్లు కావాలి

మాగనూరు, మే 11 : చేపల కోసం చెరువులోని మోటార్లు పెట్టి కాళీ చేస్తున్న ఘటన తలంకేరి గ్రామ చెరువులో ఆదివారం చోటు చేసుకున్నది. తాలంకేరి గ్రామస్తుల వివరాల మేరకు తలంకేరి గ్రామ చెరువులో చేపలు పట్టడం కోసం చెరువు నీళ్లను మోటార్లు పెట్టి కాలి చేస్తున్నారని దీంతో గ్రామంలో పశువులకు తాగునీటికి చాలా ఇబ్బందులు ఎదురవుతాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువులో చేపలు పట్టడానికి దళారులు గ్రామస్తులకు ఇబ్బందులు కలుగుతున్న అవేవి పట్టించుకోకుండా వారి పని వారు చేసుకొని వెళ్లిపోతున్నారని చెరువు నీళ్లు కాళీ చేయొద్దని చెప్పినా పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని చెరువులు కాళీ చేయకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

'తల్లి ప్రేమ వెలకట్టలేనిది'

తల్లులను సన్మానించిన పాస్టర్ బీఎస్ పరంజ్యోతి

మహబూబ్‌నగర్, మే 11 : పిల్లలకు, కుటుంబానికి ఎనలేని తన ప్రేమను పంచుతూ వారిని చక్కబెట్టడమే కాకుండా, అందరికీ ఆదర్శంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తున్న తల్లిప్రేమ వెలకట్టలేనిదని పాస్టర్ రెవ, బీఎస్ పరంజ్యోతి అభివర్ణించారు. ప్రపంచ మదర్స్ డే సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని రెమా వర్షిప్ సెంటర్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి ఎప్పుడు తన ఇంటి వారి నడతను గమనిస్తూ, వారి పట్ల బాధ్యతగా రాణించడం గొప్పవి షయమన్నారు. మదర్స్ డే సందర్భంగా రెమా వర్షిప్ సెంటర్‌లో ఉన్న గ్రాండ్ మదర్స్ దాదాపు 60 మంది తల్లులను పాస్టర్ బీఎస్ పరంజ్యోతి ఘనంగా సన్మానించి వారికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. మదర్స్‌డే ఈ సందర్భంగా యూత్ లీడర్ ధీరజ్‌పాల్ ప్రత్యేకంగా పాటను రాసి, పాడి, రూపొందించిన యూ ట్యూబ్ సాంగ్‌ను పాస్టర్ ప్రార్థించి రిలీజ్ చేశారు. కార్యక్రమంలో సంఘం పెద్దలు భరత్, చంద్రశేఖర్, దేవయ్య, బలరాం, లక్ష్మన్న, రాజు, రాణి, బ్లాండీనా, మహిమ, మణెమ్మ పాల్గొన్నారు.

ఎప్‌సెట్ ఫలితాల్లో దేవరకద్ర విద్యార్థి ప్రతిభ

అర్షిత(ఫైల్)

దేవరకద్ర, మే 11 : తెలంగాణ ప్రభుత్వం ఆదివారం ఎప్‌సెట్ పరీక్ష ఫలితాలు విడుదల చేయగా దేవరకద్ర పట్టణానికి చెందిన నాగరాజు కూతురు అర్షిత తెలంగాణలో వ్యవసాయ పరీక్షలు రాయగా అందులో విద్యార్థిని ఉతీర్ణులై రాష్ట్ర స్థాయిలో 85వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. అర్షిత ఇంటర్ మీడియట్ హైదరాబాద్‌లోని శ్రీచైతన్య కళాశాలల్లో పూర్తి చేసింది. ఈ సందర్భంగా అర్షిత మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో తనకు 85వ ర్యాంకు రావడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థిని అర్షిత తెలిపింది.

15న జిల్లాస్థాయి క్రికెట్ జట్టు ఎంపికలు

నారాయణపేట, మే 11: పట్టణంలోని మినీ స్టేడియంలో ఈ నెల 15న మహబూబ్‌నగర్ జిల్లా క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ జట్టు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎండీసీఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అండర్ 19, అండర్ 23 విభాగాలలో ఈ ఎంపికలు ఉంటాయన్నారు. ఎంపికైనా జట్టు సభ్యులు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 5 మ్యాచ్‌లలో ఆడాల్సి ఉంటుందన్నారు. ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు బర్త్ సర్టిఫికెట్, ఆధార్ సర్టిఫికెట్‌తో 15న ఉదయం 9గంటలలోపు మినీ స్టేడియంకు చేరుకోవాలన్నారు. వివరాలకు 91007 53683 నెంబరును సంప్రదించాలన్నారు.

రైతులకు తప్పని ఇబ్బందులు

రోడ్డుపై పడిన వరి బస్తాలు

మాగనూరు, మే 11 : ఆరుకాలం కష్టపడి పండించిన వరి పంట అమ్ముకోవడంలో రైతులకు నానా కష్టాలు తప్పడం లేదని రైతులు వాపోతున్నారు. మక్తల్ మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఓ రైతు తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలులో అనేకరకాల ఇబ్బందు ఎదుర్కోని చేసేదీ ఏమిలేక విసుకు చెందిన రైతు కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లా కేంద్రంలో వరి ధాన్యం అమ్మడానికి కర్ణాటక రాష్ట్రం నుంచి తెచ్చుకున్న గన్నీ బ్యాగుల్లో వడ్లు నింపుకొని తన సొంత వాహనాలలో రాయచూర్‌కు తీసుకెళ్తుండగా మాగనూర్ సమీపంలో ధాన్యం బ్యాగులు కిందపడి వరి ధాన్యం నేలపాలు అయ్యాయి. దీంతో వరి ధాన్యం అమ్ముకోవడంలో రైతులకు అనేక కష్టాలు తప్పడం లేదని రైతులు వాపోయారు.

గుర్తుతెలియని
మహిళ శవం లభ్యం

మక్తల్, మే 11: చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లెఫ్ట